# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

కడప ఆదివారం 19 నవంబరు 2023


## కానిస్టేబుల్ అదృశ్యం..
### - ఆందోళనలో కుటుంబ సభ్యులు



కడప క్రైం, నవంబరు 18, ప్రభాతవార్త: కడప పోలీసు స్టేషన్‌లో పనిచేస్తున్న బిన్నీరాజు అనే కానిస్టేబుల్ అదృశ్యమయ్యారు. కడప ఎన్జీవో కాలనీకి చెందిన బిన్నీ రాజు గౌతమీలకు కొన్నేళ్ల క్రితం వివాహం అయింది. వీరికి ఇద్దరు సంతానం. బిన్నీ రాజు కడప రిమ్స్ పోలీసు స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. ఈనెల 15న అనారోగ్యంగా ఉందని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి వెళ్లారు. తరువాత ఆయన ఇంటికి తిరిగి రాలేదు దీంతో కానిస్టేబుల్ భార్య కుటుంబ సభ్యులు కలిసి చుట్టుపక్కల బంధువుల నివాసాల్లో ఆయన కోసం గాలించారు. ఆచూకీ తెలియకపోవడంతో రిమ్స్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై అదృశ్యం కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. బిన్నీ రాజు కాల్ డేటా ఆధారంగా పోలీసు అధికారులు దర్యాప్తు చేపట్టారు.

## అంగరంగ వైభవంగా శ్రీసీతారామ కల్యాణం

రామాపురం, నవంబరు 18, ప్రభాతవార్త: మండలంలోని చిట్లూరు పంచాయతీ ఏకిలపల్లెలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీ సీతారామ కల్యాణం శనివారం అంగరంగవైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి రామాంజులు, ఉపసర్పంచ్ మురళీమోహన్‌రెడ్డి, గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

### శ్రీఎల్లమ్మతల్లి విగ్రహ ప్రతిష్ట



కమలాపురం, నవంబరు 18, ప్రభాతవార్త: కమలాపురం పట్టణంలో కాంట్రాక్టర్ రాజోలు వీరనారాయణరెడ్డి(ఆర్‌వీఎన్ఆర్) నిర్మించిన శ్రీఎల్లమ్మతల్లి ఆలయ విగ్రహ పున: ప్రతిష్ట కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమంతో పాటు కోలాటం, చెక్కభజన లాంటి సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు.



### వైసిపి పాలనలో
# రైతులకు పెద్దపీట
### - ఎమ్మెల్యే రాచమల్లు

ప్రొద్దుటూరు,నవంబరు18,ప్రభాతవార్త. వైసిపి ప్రభుత్వంలో రైతులకు పెద్దపీట వేసిందని స్థానిక ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి అన్నారు. మనముఖ్యమంత్రి జగనన్న పాలనలో వ్యవసాయంనకు,రైతులకోసం ఎంతవరకైనా కృషిచేస్తామని తెలుపుతూ ప్రొద్దుటూరు,రాజుపాళెం మండలాలో ప్రతిఎడాది రెండు పంటలను సాగుచేయుటకు సాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని సోమవారం రైతులతో జిల్లాకలెక్టర్‌ను కలిసి విజ్ఞప్తి చేయుటకు వెళ్ళనున్నట్లు తెలిపారు.శనివారం ఆర్అండ్‌బి గెస్టుహౌస్‌లో నీటిపారుదలశాఖ అధికారులతో,రైతులతో ఎమ్మెల్యే సమావేశం నిర్వహించి రాజోలి ఆనకట్టనుండి కాలువకు సాగునీరు పుష్కలంగా అందించుటకు ఈఏడాది నీటికొరతున్నందున మైలవరం నీరును వెలవలి,టంగుటూరు,బ్రాంచి కాలువ ద్వారా చాపాడు కాలువకు కలిపి రైతులు సాగుచేసిన పంటలను కాపాడుటకు మేముచేసిన కృషి ఇంతరవకు ఏప్రజాప్రతినిధులు చేసిన పాపానా పోలేదని తెలిపారు.కాలువలలో పూడికను తొలగించిన దాఖలాలు లేవని పంటలను కాపాడుటకు చేస్తున్న ప్రయత్నంను చూసి ఓర్వలేక మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి రైతులకోసం మొసలి కన్నీరు కార్చే ఆయన ఎందుకు ఇన్నాళ్ళు ఇటువంటి ప్రయత్నంచేయలేదని ప్రశ్నించారు.కాలువల గట్టపైన రహదారులు ఎర్పాటుకు కృషిచేస్తానని తెలిపారు.సోమవారం కలెక్టర్‌ను కలిసి రైతుల సమస్యలను తెలుపుటకు రెండు మండలాల రైతులు తరలి రావాలని కోరారు.ఈకార్యక్రమంలో నీటిపారుదలశాఖ డిఇలు బ్రహ్మారెడ్డి,అశ్వర్థనారాయణ,ప్రొద్దుటూరు యంపిపిశేఖర్‌యాదవ్,రాజుపాళెమండలుపాధ్యక్షులువెలవలినారాయణరెడ్డి,కన్వీనర్‌లు రాజారాంరెడ్డి, ఓబులరెడ్డి, రాయలసీమ పోలీసు కంప్లైంటు అథారిటి సభ్యలు నాగశేషారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### హార్సిలీహిల్స్‌లో
# కంపు..కంపు
## పత్తాలేని టౌన్‌షిప్ కమిటీ

బి.కొత్తకోట, నవంబర్ 18 ప్రభాతవార్త : అన్నమయ్య జిల్లాలో ప్రముఖ పర్యాటక కేంద్రమైన హార్సిలిహిల్స్ రోడ్లన్నీ చెత్తా చెదారంతో కంపు...కంపు కొడుతోంది. ప్రముఖ పర్యాటక కేంద్రం అన్న పేరు తప్పా శుభ్రత, పరిశుభ్రతలో శూన్యం కనపడుతోందని పర్యాటకులు ముక్కులు మూసుకొంటున్నారు. హార్సిలీహిల్స్ టౌన్‌షిప్ పరిధిలో కొండపై చర్చివద్ద చెత్తాచెదారంతో నిండిపోయింది. రోడ్డుపక్కనే డంప్ చేయడంతో ఆ రోడ్డున వెళ్ళాంటే దుర్గందం వెదజల్లుతోంది. అటుగా వెళ్ళి వాహనదారులు, పాదచారలు, పర్యాటకులకు అసౌకర్యాన్ని కలిగిస్తొందన్నారు. ఈ రహదారిన అధికారులు, ప్రజాప్రతినిధులు, టౌన్‌షిప్ కమిటీ మెంబర్లు వెలుతున్నా కంపుకు ముక్కులు మూసుకొని కొద్దిదూరం వెళ్లి గాలి పీల్చుకొంటున్నారే తప్పా దీనిపై సంబంధిత అదికారులు చర్యలు తీసుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. కుళ్లిన చెత్తాచెదారాన్ని డంపు చేయడం వల్ల పర్యాటకులు విస్మయం వ్యక్తంచేస్తున్నారు. టౌన్‌షిప్ కమిటీ జూపార్కుల్లో వచ్చే టోల్‌గేటు మీద ఉన్న శ్రద్ద శుభ్రత పరిశుభ్రతపై లేదని పలువురు విమర్శిస్తున్నారు. టౌన్‌షిప్ కమిటీ వీటిపైచర్యలు తీసుకొని పరిశుభ్రంగా ఉంచాలని పర్యాటకులు కోరుతున్నారు.



## ద్విచక్రవాహాన్ని ఢీకొన్ని బొలెరో
### - ముగ్గురికి తీవ్ర గాయాలు

చిన్నమండెం, నవంబర్ 18(ప్రభాతవార్త): మండల పరిధిలోని మల్లూరు గ్రామం రాయచోటి-మదనపల్లె ప్రధాన రహదారిలో మల్లూరు క్రాస్ వద్ద శనివారం సాయంత్రం ద్విచక్రవాహనాన్ని బొలెరో ఢీకొనడంతో ముగ్గురికి తీవ్ర గాయాలైన సంఘటన చోటు చేసుకుంది. రాయచోటి వైపు నుండి కేశాపురం గ్రామ కస్పాకు చెందిన చింత సోమశేఖర్‌రెడ్డి అతని కుమారుడు చింత సునీల్‌రెడ్డి, వర్దిరెడ్డి వెంకటరెడ్డి అను ముగ్గురు ద్విచక్రవాహనంలో చిన్నమండెం మండలం కేశాపురం గ్రామానికి వెళ్తున్నారన్నారు. చిన్నమండెం వైపు నుంచి వచ్చిన బొలెరో పికప్ వాహనం టైర్ పగిలిపోవడంతో అదుపు తప్పి వీరి వాహనాన్ని ఢీకొని రోడ్డు సైడు పల్టీలు కొట్టింది. ఈ సంఘటనలో వెంకటరెడ్డి చేయి భుజం పూర్తిగా నుజ్జు నుజ్జయింది. సోమశేఖర్‌రెడ్డి సునీల్‌రెడ్డిలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంకటరెడ్డిని చికిత్స నిమిత్తంతిరుపతికితరలించగా సోమశేఖర్, సునీల్‌ను కడపరిమ్స్‌కుతరలించారు.ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## వైసిపిపార్టిని ఏరాజకీయపార్టి నమ్మదు
### -మాజీ ఎమ్మెల్యే వరద

ప్రొద్దుటూరు అర్బన్,నవంబరు18,ప్రభాతవార్త. వైసిపి పార్టిని ఏరాజకీయపార్టి నమ్మదని అందుకే వారు ఒంటరిగా పోటి చేయక తప్పని పరిస్థితి



ఎర్పడిందని మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి అన్నారు.శనివారం వరదరాజులరెడ్డి తన కార్యాలయంలో విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్పోరేషన్‌లను నిర్వీర్యంచేసిన ఘనత వైసిపి ప్రభుత్వంనకుదక్కిందని తెలిపారు.గతప్రభుత్వాలలో ఇచ్చిన ప్రభుత్వం భూములు నేడు మన ముఖ్యమంత్రి జగన్ నేనే ఇచ్చినట్లు గొప్పలు చెప ్పటం సిగ్గుచేటని అన్నారు.యస్.సిలు,యస్‌టిలు నావాళ్ళు అంటూ పదేపదే చెప్పే ముఖ్యమంత్రి వారి భూములను తాను రెగ్యులరైజ్‌డ్ చేస్తున్నట్లు చెప్పటం సమంజసం కాదని తెలిపారు.దశలవారిగా మద్యపాన నిషేధం చేస్తామన్న జగనన్న ప్రభుత్వం లిక్కరు ధరలను మరోమారు పెంచిందని గుర్తు చేశారు.బిసి,యస్‌సి,యస్‌టి మైనారిటి అన్నీ కార్పోరేషన్‌లలో నిధులు లేక మూతపడినట్లు తెలిపారు. రైతుల సమస్యలు పట్టని ముఖ్యమంత్రికి వ్యవసాయంగురించి అవగాహనే లేదన్నారు. ఈసమావేశం లో టిడిపి మాజీ పట్టణ అధ్యక్షులు ఘంటసాల వెంకటేవ్వర్లు,మాజీ మున్సిపల్‌వైస్ చేర్మేన్ వెంకటకొండయ్య తదితరులు పాల్గోన్నారు.

### రాజంపేట రైల్వే అండర్‌బ్రిడ్జి
# అప్‌రోచ్ రోడ్డు త్వరలో పూర్తి చేస్తాం
### ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి



రాజంపేట అర్బన్, నవంబరు 18 ప్రభాతవార్త రాజంపేట రైల్వే అండర్‌బ్రిడ్జి అప్రోచ్‌రోడ్ పనులకు సంబంధించిన అలైన్‌మెంట్‌ను మార్చి త్వరలో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి పేర్కొన్నారు. సిఎంఒ ఆదేశాలతో శనివారం ఎమ్మెల్యే, ఆర్‌డిఒ జి.రామక్రిష్ణారెడ్డి, ఆర్ అండ్ బి ఇఇ సహదేవరెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి, ఇతర ఇంజనీరింగ్, సర్వే అధికారులతో కలిసి రైల్వే అండర్‌బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు పనులను పరిశీలించారు. మూడేళ్ల క్రితం పూర్తయిన ఆర్‌యుబిని పరిశీలించారు. అప్రోచ్‌రోడ్ పెండి పడడానికి గల కారణాలను ఆర్ అండ్ బి, రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలైన్‌మెంట్ మార్చి ఎక్కువ మంది నష్టపోకుండా వెంటనే పనులు జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ మేరకు రైల్వేట్రాక్ ఇరువైపులా జరిగిన పనులను పరిశీలించారు. అనంతరం రైల్వేఓవర్‌బ్రిడ్జి కింద మున్సిపాలిటి దగ్గర అద్దెకు తీసుకుని శాశ్వత నిర్మాణాలు చేపట్టడంతో పాటు రుణాలు కూడా తీసుకుని ఖాళీ చేయకుండా ఉన్నారని మున్సిపల్ పాలకవర్గం ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోయింది. నిబంధనలు పరిశీలించి ఒకసారి చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.

### పేదలు, మధ్యతరగతిశుభకార్యక్రమాల సౌలభ్యం కోసమే
# టీటీడీ కల్యాణమండపం
### - నిర్మాణ పనులను వేగవంతం చేయాలి- ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి



రాయచోటి, నవంబరు 18, ప్రభాతవార్త: పేదలు, మధ్య తరగతి ప్రజల వివాహ ఇతర శుభ కార్యక్రమాల సౌలభ్యం కోసమే టీటీడీ కల్యాణ మండపం నిర్మాణ పనులను చేపడుతున్నట్లు ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల పక్కన రూ.3.50 కోట్ల నిధులతో నిర్మాణం అవుతున్న టీటీడీ కల్యాణ మండపం పనులను మున్సిపల్ ఛైర్మన్ ఫయాజ్ బాషా, డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్ ఆవుల విష్ణువర్ధన్‌రెడ్డిలతో కలిసి శ్రీకాంత్‌రెడ్డి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టీటీడీ కల్యాణ మండప నిర్మాణం 1.65 ఎకరాల స్థలంలో పనులు చేపట్టడం జరిగిందని తొలుత రూ.2.25 కోట్ల నిధులు అయ్యాయని జిల్లా కేంద్రం అయిన తరువాత ఏపీ ప్రహరీగోడ నిర్మాణాలకు మరో రూ.1.25 కోట్ల నిధులు మంజూరుకు 14వ తేదీన జరిగిన బోర్డు మీటింగ్‌లో ఆమోదం తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ శ్రీధర్‌రెడ్డి, ఫయాజ్ అహ్మద్, వసంత, శ్రీనివాసులురెడ్డి, వాసుదేవరెడ్డి, నవరంగ్ నిస్సార్, చిన్న, సంజీవ తదితరులు పాల్గొన్నారు.

## విదేశీ నాణెములు, కరెన్సీ నోట్ల ప్రదర్శన



ప్రొద్దుటూరు, నవంబరు 18 ప్రభాతవార్తః ప్రొద్దుటూరు పట్టణం రామేశ్వరం బాలబాలికలు గ్రంథాలయం ఆధ్వర్యంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా వసంతపేట మున్సిపల్ హైస్కూల్ నందు శనివారం విశ్రాంత ఉపాధ్యాయులుటి.సదాశివరెడ్డి 210 దేశాల నాణెములు 110 దేశాల కరెన్సీ నోట్లను విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ప్రదర్శనలో ఏర్పాటుచేశారు. విద్యార్థులు ప్రదర్శనను ఆసక్తిగా తిలకించారు. ఈప్రదర్శనను ఏర్పాటుచేసిన ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులురెడ్డి విశ్రాంత తెలుగు పండితులువి.యం , భాస్కరరాజు, సదాశివారెడ్డిలను రచయిత జింకా సుబ్రమణ్యం అభివందించారు. ఈకార్యక్రమలో గ్రంథాలయ రికార్డు అసిస్టెంటు ఇబ్రాంసాహెబ్, బాబు, శ్రీనివాసులురెడ్డి, డ్రాయింగ్ టీచర్ సుభాష్, రవిబాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపకులాల సర్వేకి అందరూ ఏకంకండి
### - ఆర్‌డీఓ కృష్ణారెడ్డి

రాజంపేట, నవంబరు 18, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు చేపట్టే అన్ని కులాల ఉపకులాల, ఇంటింటి సర్వేకి మండల, రెవెన్యూ శాఖల అధికారులతో పాటు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు కలిసి సర్వే నిర్వహించాలని రాజంపేట ఆర్డీవో కృష్ణారెడ్డి సూచించారు. ఈ మేరకు శనివారం ఆర్డీవో సభాభవనంలో డివిజన్ స్థాయిలోని మండల శాఖల అధికారులతో ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి సర్వే 1931లో జరిగిందన్నారు. అంటే ఇప్పటికి దాదాపు 90ఏళ్లు అయ్యిందన్నారు. ఇప్పుడే ఇదే క్రమంలో ఇంటింటా అన్నింటిని కులాల వారీగా సర్వే చేయాలన్నారు. ఈ సర్వేని వాలంటీర్లు లాగిన్‌లో చేయాలన్నారు. సర్వే కార్యక్రమాన్ని నవంబరు 23 నుంచి డిసెంబరు 5వ తేదీ లోపు పూర్తి చేయాలన్నారు. అధికారులు అందరూ వచ్చి చేసే ఈ సర్వేకి కుటుంబ యజమానితో పాటు కుటుంబ సభ్యులందరూ ఉండి సహకరించాలని తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జనార్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

## ప్రముఖ కంపెనీలతో ఎంఓయు కుదుర్చుకున్న గౌతమి కళాశాల

ప్రొద్దుటూరు,నవంబరు18,ప్రభాతవార్త. పట్టణంలోని గౌతమి మహాలయ ఇంజనీరింగ్‌కళాశాల ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెని ఎంటి అండ్ సియస్ లతోఎంఓయు కుదుర్చుకున్నట్లు కళాశాల ప్రిని ్సపల్ డాక్టర్ ఉమాకాంతం తెలిపారు.దీంతో కళాశాల విధ్యార్థులకు ఉద్యోగలవకాశాలు లభిస్తాయని ఆయన తెలిపారు.ఈకార్యక్రమంను కొనసాగించుటకు కంపెని ప్రతినిధులతో రెండురోజులుగా హాండ్స్ అండ్ పిసిబి డిజైన్‌వర్కుషాపు కార్యక్రమంను నిర్వహించామన్నారు.విధ్యార్థుల నైపుణ్యను చూసి కంపెని ప్రతినిధులు హర్షంవ్యక్తంచేశారన్నారు

### తెలుగుదేశం నేతల
# జోలికి వస్తే సహించం
### టిడిపి జిల్లా అధ్యక్షులు జగన్‌రాజు పోలీసుల తీరుపై ధ్వజం



రాజంపేట అర్బన్, నవంబరు 18 ప్రభాతవార్త ఓటరు వెరిఫికేషన్‌కు వెళ్లిన తెలుగుదేశం నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకోవడం పట్ల టిడిపి జిల్లా అధ్యక్షులు జగన్‌మోహన్‌రాజు మండిపడ్డారు. ఓటరు వెరిఫికేషన్‌కు టిడిపి నేతలు వెళ్లడం నేరమా అని ప్రశ్నించారు. వైకాపా నేతలు ఫిర్యాదు చేస్తే అదుపులోకి తీసుకుంటారా అని ప్రశ్నించారు. అనంతరం పోలీసులు అదుపులోకి తీసుకున్న మిరియాల జ్యోతి, మేడా ముని ఓటరు వెరిఫికేషన్‌కు ఆకులవీధికి వెళ్లారు. మున్సిపల్ వైస్ ఛైర్మన్ మర్రి రవి నివాసం పరిసరాల్లో ఓటర్లపై ఆరా తీశారు. దీనిపై మర్రి రవి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న తెలుగుదేశంపార్టీ నాయకులు పెద్దఎత్తున పోలీసుస్టేషన్ వద్దకు చేరుకున్నారు. జగన్‌మోహన్‌రాజు కూడా పోలీసుస్టేషన్ వద్దకు చేరుకుని సిఐతో చర్చించి మిరియా సురేఖను బయటకు తీసుకువచ్చారు. కార్యకర్తలకు అండగా నిలబడతామని స్పష్టం చేశారు. తమ పార్టీ నాయకుల జోలికి రావద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గుగ్గిళ్ల చంద్రమౌళి, మేకా రమణ, చంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణులను 21వ రాష్ట్రగజిట్‌లో చేర్చాలి
### : రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్ గొడ్లవీటి సుబ్రమణ్యం

బ్రహ్మంగారిమఠం, నవంబర్18, ప్రభాతవార్త :కడప కలెక్టరేట్ సభాభవనంలో జరుగుతున్న జాయింట్ కలెక్టర్ సమక్షంలో బీసీ కులాల రౌండ్ టేబుల్ సమావేశంలో విశ్వ బ్రాహ్మణుల జీవోల పైన కలెక్టర్‌కు రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్ గొడ్లవీటి సుబ్రమణ్యం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వ బ్రాహ్మణులు అనగా స్వర్ణకారులు, కార్పెంటర్లు, వ డ్రంగులు, శిల్పులు, ఇత్తడి పనిచేసేవారు, పౌరోహితులు అనువృత్తులు చేస్తూ జీవిస్తున్నాము. మేము వతుల వారీగా విడిపోవడం జరిగింది. అలాగే కులధృవీకరణ పత్రాలు ఆచారి, కమ్మర, వడ్ర, కంసాలి, కంచారి అని ఉప కులాలుగా ఉన్నాయి. అని కుల గణన ఈ కులగణన సందర్భంగా పై వృత్తులను ఆచరిస్తున్న మమ్మల్ని, విశ్వ బ్రాహ్మణులుగా 21గా రాష్ట్ర గజిట్‌లో విశ్వబ్రాహ్మణ కులంగా మాత్రమే పరిగణించాలని కలెక్టర్ రౌండ్ టేబుల్ సమావేశంలో ఈయన మాట్లాడి వినతిపత్రం అందజేయడం జరిగిందన్నారు.



## సైన్స్‌తోనే సమాజాభివృద్ధి
### - పాఠశాల విద్య ప్రాంతీయ సంయుక్త సంచాలకులు మార్తాల వెంకట కృష్ణారెడ్డి

రాయచోటి, నవంబరు 18, ప్రభాతవార్త: విద్యార్థి దశ నుంచే పరిశోధనలను ప్రోత్సహించినట్లయితే సమాజాభివృద్ధి సాధ్యమవుతుందని కడప పాఠశాల విద్య సంయుక్త సంచాలకులు మార్తాల వెంకట కృష్ణారెడ్డి అన్నారు. శనివారం రాయచోటి డైట్ నందు ఏపీ శాస్త్ర సాంకేతిక మండలి జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి బాలల సైన్స్ కాంగ్రెస్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక ఆలోచనలకు పదును పెట్టడానికి సైన్స్ ప్రాజెక్టులతో కూడిన విజ్ఞాన మేలా ఎంతో ఉపయోగకరమన్నారు. జిల్లా వ్యాప్తంగా 112 మంది బాల శాస్త్రవేత్తలు తమ పరిశోధనా ప్రాజెక్టులను సమర్పించగా ఏడు ఉత్తమ ప్రాజెక్టులను రాష్ట్రస్థాయికి ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా విజేతలకు ఆయన బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆప్‌కాస్ట్ జిల్లా సమన్వయకర్త రవీంద్రారెడ్డి, అకడమిక్ కోఆర్డినేటర్ రవిశంకర్‌రెడ్డి, స్కౌట్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి మడితాటి నరసింహారెడ్డి, జిల్లా సైన్స్ అధికారి ఎం.ఓబుల్‌రెడ్డి, మండల విద్యాశాఖాధికారి బాలాజీ, అసిస్టెంట్ ఏఎంవో షమీవుల్లా, ట్రైనింగ్ ఇన్‌ఛార్జి రెడ్డయ్య, రాష్ట్ర అబ్జర్వర్ డేవిడ్, రీసోర్స్ పర్సన్లు నరసింహులు, మధుమతి, ఎంఈవోలు, ప్రధానోపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## జాబ్‌కార్డు ఉంటే ఉపాధి కల్పిస్తాం ఏపిఓ నారాయణస్వామి



ములకలచెరువు, నవంబర్ 18 ప్రభాతవార్త : మండలంలోని సొంపల్లి గ్రామంలో ఏఈపో నారాయణస్వామి ఉపాధి కూలీలతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధిహామీ జాబ్‌కార్డు కలిగిన కుటుంబానికి వందరోజులు పని కల్పిస్తుందని, దీంతో ఏడాదికి రూ.27,200లు ఉపాధి పొందే అవకాశం ఉందన్నారు. గ్రామాల్లో ఎస్సి, ఎస్టి కుటుంబాలు ఉపాధి హామీ పథకాన్ని మరింత సమర్థవంతంగా ఉపయోగించుకొని జీవనోపాధి పెంపొందించుకోవాలని ఏపీఓ నారాయణ స్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో పీల్డ్ అసిస్టెంట్ శివశంకర్, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## నాటుసారా విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

నిమ్మనపల్లె, నవంబర్ 18 ప్రభాతవార్త :
మండలంలోని బండ్లపై గ్రామం వద్ద నాటుసారా అమ్ముతున్న మోహన్‌కుమార్(23) అనే వ్యక్తిని శనివారం పట్టుకొని అరెస్టుచేసి అతని వద్దనుంచి 10లీటరల నాటుసారాను సీజ్‌చేసినట్లు ఎస్ఐ రామక్రిష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గ్రామాల్లో ఎవరైనా నాటుసారా, అక్రమ మద్యం, పేకాట, అసాంఘీక కార్యకలాపాలు వంటివి నిర్వహిస్తే మా దృష్టికి తీసుకురావాలని తెలిపారు.

## విద్యాసామాగ్రి వితరణ



కురబలకోట, నవంబర్ 18 ప్రభాతవార్త : కురబలకోట మండలంలోని బద్దిపల్లె ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు వెలుగు ఉదయ్‌మోహన్‌రెడ్డిచే విద్యాసామాగ్రి, ఆట వస్తువులు వితరణ చేశారు. శనివారం పాఠశాల హెచ్ఎం గితాంజలి ఆధ్వర్యంలో 31మంది విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, ఆట వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణగా చదివి ఉత్తమ పౌరులుగా ఎదగాలని ఆకాక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు దాతను శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గ్రంధాలయ ఆవశ్యకథపై వ్యాసరచన పోటీలు



కురబలకోట, నవంబర్ 18 ప్రభాతవార్త : కురబలకట మండలంలో జరుగుతున్న 56వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాల్లో భాగంగా జడ్పిహెచ్ఎస్ స్కూల్‌లో గ్రంధాలయ ఆవశ్యకథపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలు 8, 9, 10తరతగతి చదువుతున్న విద్యార్థులకు దిశచట్టం, మహిళా సాధికారతపై నిర్వహించారన్నారు. 6,7,8 తరగతి విద్యార్థులకు మ్యూజికల్స్ ఛైర్స్, 8,9తరగతి విద్యార్థులకు పోటీలు నిర్వహించినట్లు గ్రంధాలయ అధికారి బి.చంద్రశేఖర్‌నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయురాలు టిఎస్.త్రివేణి, ఎం.నాగమని, వెంకటశివయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి ఎస్ఈబి సిఐ మల్లిక



ములకలచెరువు, నవంబర్ 18 ప్రభాతవార్త : మాదక ద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన కలిగి ఉండాలని, ఎస్ఈబి సిఐ మల్లిక అన్నారు. స్థానిక ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు, మాదకద్రవ్యాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా సిఐ మల్లిక మాట్లాడుతూ నిషేదిక మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలన్నారు. మత్తులో నేరాలకు పాల్పడి సమాజంలో నేరస్తులుగా మారవద్దని తెలిపారు. చట్టప్రకారం హెరాయిన్, కొకైన్, గంజాయి, నాటుసారా వంటి మత్తుపదార్థాలు వాడడంతో మనిషి మెదడుపై మత్తు ప్రభావంతో శక్తి నించి యువత నేరాల బాట పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## కులగణ అవగాహన సదస్సు నిర్వహించిన ఎంపిడిఓ



రామసముద్రం, నవంబర్ 18 ప్రభాతవార్త :
మండలంలోని కులగణ అవగాహన సదస్సు ఎంపిడిఓ నారాయణస్వామి నిర్వహించారు. రాష్ట్రంలో పేద వర్గాలకు సామాజిక న్యాయం చేయాలనే ఒక మంచి ఆలోచనలతో సమగ్ర కులగణన సర్వే చేపట్టడమే లక్ష్యంగా క్షేత్రస్థాయి సమావేశం జరిగింది. 1931లో బ్రిటీష్ పరిపాలనలో చేశారని ఇప్పుడు జగనన్న ప్రభుత్వంలో చేస్తున్నారనితెలిపారు. ఈనెల 27నుంచి డిసెంబర్ 4వరకు ఈ కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ నారాయణస్వామి, తహశీల్దార్ దైవరాజన్, మున్సిపల్ కమీషనర్ ప్రమీల, డిటి శ్రీనివాసరావు, పంచాయతీ సెక్రటరీలు, సచివాలయ సిబ్బంది, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో కనీసఅభ్యసన సామర్థ్యాలను పెంపొందించండి

మదనపల్లె, నవంబర్ 18 ప్రభాతవార్త :
విద్యార్థులతో కనీస అభ్యాసనా సామర్థ్యాలను పెంపొందించాలని ఎంఈఓలు రాజగోపాల్, రామక్రిష్ణ, ఎం.ప్రభాకర్‌రెడ్డిలు అన్నారు. జడ్పి ఉన్నత పాఠశాలలో డివిజన్‌స్థాయి ఎంఈఓలు, హెచ్ఎంలతో రెండు రోజుల శిక్షణా కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్భంగా కోర్సు డైరెక్టర్లు రాజగోపాల్, రామక్రిష్ణ, ప్రభాకర్‌రెడ్డిలు మాట్లాడుతూ విద్యార్థులలో భాష, గణితం, సైన్స్, సోషల్ సబ్జెక్టుల్లో వారి సామర్థ్యాలను మదింపు చేసి తదినుగుణంగా విద్యను అందించేలా ప్రణాళికలను రూపొందించి అమలు చేయాలన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో రాష్ట్ర రీసోర్స్ పర్సన్ వసంత, జిల్లా రిసోర్స్ పర్సన్లు మహేశ్వర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, సురేష్‌కుమార్, గంగిరెడ్డి, హుస్సేన్



## వైభవంగా కనుమ పోలేరమ్మ గ్రామోత్సవం



బ్రహ్మంగారిమఠం, నవంబర్18, ప్రభాతవార్త : కోరిన కోర్కెలు తీర్చే గ్రామ దేవతగా శ్రీ కనుమ పోలేరమ్మ విగ్రహ ప్రతిష్ట సందర్భంగా శనివారం పూర్వపు మఠాధిపతి కుమారులైన వెంకటేశ్వర స్వామి, వీరంబొట్లయ్య, దత్తాత్రేయ స్వాముల వారి దంపతులతో హోమం కార్యక్రమం నిర్వహించామని ఆలయ ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ తెలిపారు. ఉదయం కనుమ పోలేరమ్మ విగ్రహాన్ని మఠం పురవీధుల గుండా అలాగే పోలేరమ్మ నిప్పుతెచ్చిన బండ వద్దకు తీసుకెళ్లి పూజలు నిర్వహించారు. అమ్మవారి భక్తులు వేలాదిమంది తరలివచ్చి అమ్మవారికికాయ, కర్పూరం అందించారు. ఈ గ్రామోత్సవానికి మైదుకూరు శాసనసభ్యులు రఘురామిరెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే కర్ణాటక మాజీ మంత్రి గాలి కరుణాకర్ రెడ్డి హాజరై వేలాదిగా తరలివచ్చిన భక్తులకు పోలేరమ్మ గుడి వద్ద అన్నదానం ఏర్పాటు చేసి రాత్రికి అల్పాహార విందును ఏర్పాటు చేశారు. అమ్మవారి గ్రామోత్సవంలో కేర ళ నుంచి వచ్చిన కళాకారులచే వివిధ వేషధారుణలచే నృత్య ప్రదర్శన నిర్వహించారు. అలాగే సోమిరెడ్డిపల్లె ఆడబిడ్డ అయినటువంటి కనుమ పోలేరమ్మను తీసుకెళ్లి గ్రామోత్సవంలో డప్పులు మరియు కోలాటాలతో అమ్మవారిని సాయంత్రం పోలేరమ్మ గుడి వద్దకు చేర్చడం జరిగింది. ఈ గ్రామోత్సవం వెంట ఫిట్‌పర్సన్ శంకర్ బాలాజీ వెంట ఉండి గ్రామోత్సవాలను విజయవంతం చేశారు. రాత్రికి పోలేరమ్మ గుడి వద్ద చెక్క భజన , భరతనాట్యం, కోలాటం మరియు బ్రహ్మంగారి నాటకాన్ని ఏర్పాటు చేసేలా చూశారు. ఆదివారం ఉదయం అమ్మవారి ప్రతిష్ట ఉంటుందని భక్తులు తరలివచ్చి తీర్థ ప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని ఫిట్ పర్సన్ బాలాజీ తెలియజేశారు.

## అట్టహాసంగా ప్రారంభమైన కబడ్డీ పోటీలు

### ప్రత్యేకంగా నిలిచిన సాంస్కృతిక కార్యక్రమాలు




చిట్వేలి, నవంబరు 18 ప్రభాతవార్త
చిట్వేలి మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేంద్రంగా శనివారం ప్రారంభమైన 67వ రాష్ట్రస్థాయి అండర్-14 కబడ్డీ పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. రాష్ట్ర వ్యాయామ విద్య తనిఖీ అధికారి భానుమూర్తిరాజు, ఉపాధ్యాయ ఎమ్మెల్సి రామచంద్రారెడ్డి, మాజీ ఉపాధ్యాయ ఎమ్మెల్సి పోచంరెడ్డి సుబ్బారెడ్డి, డిప్యూటీ డిఇఓ వరలక్ష్మీ తదితరులు జ్యోతి ప్రజ్వలన చేసి జాతీయ జెండా, ఎస్‌జిఎఫ్ జెండాలను ఎగురవేసి కబడ్డీ ఆటలను ప్రారంభించారు. 13 జిల్లాల నుంచి వచ్చిన 26 జట్ల అభ్యర్థులు మార్చ్ నిర్వహించారు. స్థానిక విద్యార్థులు పలు జానపద, సాంస్కృతిక నృత్యాలు నిర్వహించారు. తొలిసారి చిట్వేలి కేంద్రంగా రాష్ట్రస్థాయి క్రీడలు నిర్వహించడం ఎంతో గర్వకారణమని క్రీడా స్ఫూర్తితో ప్రతి విద్యార్థి విజయం సాధించాలని ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉపసర్పంచ్ ఉమామహేశ్వర్‌రెడ్డి విద్యార్థులకు సూచించారు. కాగా ప్రారంభోత్సవానికి స్థానిక ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, ప్రజా ప్రతినిధులు, విద్యాకమిటీ, పలువురు మండలస్థాయి అధికారులు దూరంగా ఉండటంపై ఆటల నిర్వహణ అధికారులు సముచిత స్థానం మరచారని, ప్రోటోకాల్ పాటించలేదన్న విమర్శలు మండల వ్యాప్తంగా వినిపించాయి. క్రీడాకారులకు వసతులను కల్పించడంలో స్థానికంగా సహకారం అందించిన సిహెచ్ఎస్, మానవతా స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులకు, అడిగిన వెంటనే ఆర్థికంగా ఆదుకున్న స్థానిక నాయకులకు, పూర్వ విద్యార్థులకు నిర్వహణ అధికారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పురుషోత్తంరెడ్డి, అధ్యాపకులు ఎబిఎన్ ప్రసాద్, తిరుమల విశ్వనాథం, క్రీడా నిర్వహణ అధికారులు వసంత, పిడి డేవిడ్ ప్రసాద్, ఉప ఎంపిపి సుబ్రమణ్యంరెడ్డి, ఎస్ఐ సుభాష్‌చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## వెన్నుపూస చికిత్సకు 50 వేలు వితరణ ఇచ్చిన ముక్కా సాయివికాస్‌రెడ్డి

చిట్వేలి, నవంబరు 18 ప్రభాతవార్త
చిట్వేలి మండలం దేవమాచుపల్లె దొగ్గలపాడు గ్రామానికి చెందిన చౌడవరం చిన్న యానాదిరెడ్డి వెన్నుపూస చికిత్సకై శనివారం ముక్కా ఫౌండేషన్ అధినేత ముక్కా రూపానందరెడ్డి కుమారుడు ముక్కా సాయివికాస్‌రెడ్డి 50 వేల రూపాయలు విరాళాన్ని చెక్కు రూపంలో అందించారు. అడగకుండానే ఆపదను గుర్తించి నియోజకవర్గ వ్యాప్తంగా సహాయం నిర్వహిస్తున్న ముక్కా కుటుంబాన్ని గ్రామస్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో బత్తిన వేణుగోపాల్‌రెడ్డి, వెంకటరెడ్డి, ఆకేపాటి శ్రీనివాసులరెడ్డి, చెవ్వు వెంకటరెడ్డి, ముమ్మడి సుబ్రమణ్యంరెడ్డి, కొనిశెట్టి సుబ్బరాయుడు, మల్లికార్జున, దినేష్‌సాయి, గణేష్, సుధీర్‌రెడ్డి, వినయ్, మహేశ్వర్‌రెడ్డి, కృష్ణపవన్, ముక్కావారిపల్లె సర్పంచ్ అరవ శ్రీధర్, సాలవ రమణరాజు, సుబ్బరాజు, పృథ్వీ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఝాన్సీ లక్ష్మీభాయిని ఆదర్శంగా తీసుకోవాలి

### - గాలివీడు సర్పంచ్ మిట్టపల్లి లక్ష్మీదేవమ్మ

గాలివీడు, నవంబర్ 18(ప్రభాతవార్త):
విద్యార్థినులు ఝాన్సీ లక్ష్మీభాయిని ఆదర్శంగా తీసుకోవాలని గాలివీడు సర్పంచ్ లక్ష్మీదేవమ్మ అన్నారు. ఝాన్సీ లక్ష్మీబాయి 195వ జయంతి దినోత్సవం ఉత్సవాల సందర్భంగా కళాశాలల విద్యార్థి ప్రముఖ వెంకటకుమార్, సంస్థ ఎల్ఆర్ పల్లి ఏరియా కరాటే ప్రముఖ యాదగిరిల ఆధ్వర్యంలో శనివారం స్థానిక మండల కేంద్రంలోని ఆర్ఆర్‌జీఆర్ జూనియర్, డిగ్రీ కళాశాలలో ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ముందుగా ఝాన్సీ లక్ష్మీబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ లక్ష్మీదేవమ్మ మాట్లాడుతూ పౌరుషానికి, పరాక్రమానికి కాక మహిళా లోకానికి ఆదర్శమన్నారు. మహిళలు విద్యార్థినీ విద్యార్థులు, సమాజంలోని అన్నివర్గాల ప్రజలకు అనుసరణీయమని పేర్కొన్నారు. ఝాన్సీ పోరాటపటిమను ఆదర్శంగా తీసుకొని మహిళలపై జరిగే అణచివేతను అమానుష సంఘటనలను ఎదుర్కోవాలని హితవు పలికారు. కళాశాల ప్రిన్సిపల్ జయచంద్రారెడ్డి మాట్లాడుతూ లక్ష్మీబాయి దేశానికి సేవను ఎప్పటికీ మరువలేమన్నారు. భారత వీరనారిగా పేరుగాంచిన లక్ష్మీబాయి తన కుమారుడిని ఒడిలో కట్టుకొని శత్రువులపై కత్తి దూషించిన సంగతి తెలిసిందేనని అన్నారు. అనంతరం ఝాన్సీ లక్ష్మీబాయి జీవితచరిత్రపై పోటీ పరీక్షలు నిర్వహించి విజేతలకు సర్పంచ్ లక్ష్మీదేవమ్మ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



### అధ్వాన్నంగా ఉన్న రహదారుల వద్ద

## టీడీపీ, జనసేన నిరసన

బద్వేలు, నవంబర్18, ప్రభాతవార్త :పట్టణంలోని విద్యానగర్ నుంచి కేశంపల్లెకు వెళ్లే రహదారి అధ్వాన్నంగా ఉండడంతో రోడ్డుపై బైఠాయించి టీడీపీ, జనసేన నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు రోశన్న ,జనసేన పార్టీ నాయకులు బసివి రమేష్‌లు మాట్లాడుతూ మున్సిపాలిటీలో కోట్ల రూపాయలతో రోడ్లు వేశామని చెప్పుకునే వైసీపీ నాయకులకు ఈ రహదారి కనపడ లేదా అని మండిపడ్డారు. ఈ రహదారి గుండా నిత్యం వందల వాహనాలు, వేలాది మంది ప్రజలు నడుచుకుంటూ వెళ్తున్నప్పటికీ వారు పడే ఇబ్బందులు ప్రజాప్రతినిధులకు పట్టడం లేదా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి బద్వేలుకు వచ్చినపుడు బద్వేలు అభివృద్ధి కోసం రూ.130 కోట్లు కేటాయిస్తే వాటిలో రూ.30 కోట్లు మాత్రమే ఖర్చుపెట్టి మిగిలిన వంద కోట్లు ఖర్చు చేయలేకపోవడం దయనీయమన్నారు. ఇండ్లు లేనిచోట్ల రోడ్లు వేయడం వారి స్వార్థం కోసం రోడ్లు వేయడం తప్ప , ప్రజలకు అసవరమైన ప్రాంతాలలో ఎక్కడా రోడ్లు వేయలేదని మండి పడ్డారు. రాబోయే ఎన్నికలలో ప్రజలు వైసీపీ నాయకులకు బుద్ధి చెబుతారని వారాన్నరు. మున్సిపాలిటీలోని 35వార్డులలో కొన్ని ప్రాంతాలలో రోడ్లు వేశారని, మిగిలిన ప్రాంతాలలో రోడ్లు వేయకుండా కాలయాపన చేశారన్నారు.

## బోరు మరమ్మతును పరిశీలిస్తున్న సర్పంచి జీనత్ షఫీ



పీలేరు, నవంబరు 18 ప్రభాతవార్తః స్థానిక ఎస్వీమహల్, మదనపల్లె రోడ్డులో గత కొద్దిరోజులుగా బోరులు మరమ్మతులకు గురికావడంతో ప్రజలు సర్పంచి జీనత్ షఫీకి తెలియజేశారు. స్పందించిన సర్పంచి బోరును పరిశీలించి వెంటనే మరమ్మతులు చేయించి అక్కడున్నదుకాణదారులకు ప్రజలకు నీటి సౌకర్యం కల్పించారు. స్పందించి బోరు మరమ్మతులు చేయించినందుకు ఆప్రాంత ప్రజలు సర్పంచి జీనత్ షఫీకి కతజ్ఞతలు తెలియజేశారు.

## పురస్కార గ్రహీత బోదేషాకు సుకుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో సన్మానం



పీలేరు, నవంబరు 18 ప్రభాతవార్తః అభిలాష స్వచ్ఛంద సంస్థ తిరుపతి వారిచే జీవన సాఫల్య పురస్కారం అందుకున్న ప్రకతి వ్యవసాయ శాస్త్రవేత్త బోదేషావలిని అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు సుకుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్హాన్ అహ్మద్ ఖాన్ సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయ పారిశ్రామిక అభివద్ధికి బోదేషావలి పలు సూచనలు, సలహాలు అందజేశారన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా అధికారులు చంద్రనాయక్, రాజశేఖర్‌లు , వ్యవసాయ అనుబంధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## కూలీలు వలసలు వెళ్లకుండా పనులు కల్పించండి



కేవి.పల్లె, నవంబరు 18 ప్రభాతవార్తః
కేవి.పల్లె మండలాన్ని ప్రభుత్వం కరువు మండలంగా ప్రకటించినందున ప్రస్తుతం రైతులు, కూలీలు, బయట ప్రాంతాలకు వలసలు వెళ్లకుండా ఉపాధిహామీ పథకంలో పనులు కల్పించవలసిందిగా మండల జడ్పీటీసీ గజ్జల శ్రుతిశీనురెడ్డి కోరారు. శనివారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ ఈశ్వరమ్మ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జడ్పీటీసీ గజ్జల శ్రుతి మాట్లాడుతూ మండలంలో పలు గ్రామాలలో ఇప్పటికే మంచినీటి సమస్యలు గురించి ప్రజల వద్ద నుంచి ఫిర్యాదులు అందుతున్నాయని అధికారులు ఏఏ గ్రామాలలో తాగునీటి సమస్య ఉన్నవి గుర్తించి బోర్లు వేసి మంచినీటి సమస్యను పరిష్కరించాలన్నారు. ఎంపీడీఓ ఉపేంద్రరెడ్డి మాట్లాడుతూ మండల స్థాయిలో వివిధ శాఖల అధికారులు మండల సర్వసభ్య సమావేశానికిసరైన ప్రగతి నివేదికలు సమర్పించాలని కోరారు. మండలంలో విద్యుత్ కొరత అధికంగా ఉన్నదని పలువురు ప్రజా ప్రతినిధులు తెలియపరిచారు. మండలంలో ఇప్పటి వరకు 1348 కాలనీ ఇళ్లు పూర్తిచేసినట్లు హౌసింగ్ ఏఈ హరిబాబు తెలిపారు. వివిధ శాఖల అధికారులు వారి ప్రగతి నివేదికలు చదివి వినిపించారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ వెంకటరమణారెడ్డి, పీలేరు మార్కెట్ కమిటీ ఛైర్మన్ యల్లయ్య, ఎంపీటీసీలు, సర్పంచిలు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## సారా స్వాధీనం- ఊట ధ్వంసం



కలకడ, నవంబరు 18 ప్రభాతవార్తః పీలేరు ఎస్ఈబీ సీఐ గురుప్రసాద్‌కు శనివారం అందిన రహస్య సమాచారం మేరకు కలకడ మండలంలోని ఎస్టీ కాలనీలో దాడులు నిర్వహించగా అదే గ్రామానికి చెందిన మూడే నీలావతి(42) ఆమె వద్ద నాలుగు లీటర్ల నాటుసారా ఉండగా స్వాధీనం చేసుకుని అరెస్టుచేశామన్నారు. అనంతరం కలకడ మండలంలోని ఎనుగొండపాళెం దిగువతాండా చుట్టుపక్కల గల అటవీ ప్రాంతంలో దాడులు చేయగా 600 లీటర్ల నాటుసారా ఊట ఉండగా ధ్వంసం చేసి కేసు నమోదుచేశామన్నారు. ఈదాడులలో సీఐ గురుప్రసాద్, ఎస్సై లక్ష్మీనరసయ్య, హెచ్‌సీ యోగానంద, పీసీలు సుదాకర్, బాలకష్ణ, గంగామహేశ్వరి లు పాల్గొన్నారు.

## ఇంటింట ప్రచారంలో దూకుడు పెంచిన నల్లారి

### తెదేపా- జనసేన కలయికతో ఉవ్వెత్తున ఎగసిన ఉమ్మడి ప్రచారం

పీలేరు, నవంబరు 18 ప్రభాతవార్తః తెదేపా అధికారంలోకి రావడం ఆలస్యం ఆరు గ్యారంటీలు అమలు చేసి పేద, బడుగు, బలహీన వర్గాలు మధ్యతరగతి కుటుంబాల్లో వెలుగు నింపడమే తెదేపా లక్ష్యమని జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ ఇంటింటికి కార్యక్రమంలో పాల్గొని తెదేపా ప్రవేశపెట్టిన సూపర్‌సిక్సు పథకాలను వివరిస్తూకరపత్రాలు అందజేస్తూ పీలేరు పట్టణ ప్రచారంలో దూకుడు పెంచారు. తల్లికి వందనం పేరుతో ఓ కుటుంబంలో ఎంతమంది పిల్లలు చదువుతుంటే అంతమందికి ఒక్కొక్కరికి సంవత్సరానికి రూ.15వేలు చొప్పున వారి ఖాతాల్లో జమచేస్తామన్నారు. దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు అందిస్తామన్నారు. ఆడబిడ్డ నిది పథకం కింద 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ.15వేలు అందిస్తున్నట్లు తెలిపారు. యువగళం నిధి పథకం కింద నిరుద్యోగులకు ప్రతి నెల మూడు వేలు ఇస్తూ పూర్‌టు రిచ్ పథకంతో పేదలను సంపన్నులు చేయడమే తెదేపా లక్ష్యమన్నారు. తెదేపా- జనసేన కలిసి తెదేపా ప్రవేశపెట్టిన పథకాల ప్రచారం ఉమ్మడి పోరుతో ఇంటింటి బాట చంద్రబాబు మాట నినాదంతో ఉవ్వెత్తున ఎగసింది. జనసేన నాయకులు దినేష్ , రవి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో రాష్ట్రాన్ని పట్టి పీడిస్తున్న వైకాపాకు ప్రజలు బుద్ధిచెప్పే సమయం ఆసన్నమైందని, అభివద్ధిలో ప్రపంచంలోనే గుర్తింపు పొందిన చంద్రబాబు చరిత్రను చరిపేయాలనుకున్న వైసీపీకిచమరగీతం పాడాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలోతెదేపా-జనసేన నాయకులు, కార్యకర్తలు మహిళలు అనుబంధ సంఘాలు తదితరులు పాల్గొన్నారు.



# చంద్రబాబుతోనే రాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్తు

వేంపల్లె, నవంబర్ 18, ప్రభాతవార్త ః నవ్యాంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్తు తెదేపా అధినేత నారా చంద్రబాబునాయుడుతోనే సాధ్యమని టీడీపీ వేంపల్లె మండల పరిశీలకుడు రఘునాథరెడ్డి అన్నారు. వేంపల్లె మండలంలోని కుమ్మరాంపల్లె, మారుతినగర్‌లలో శనివారం మండల కన్వీనరు రామమునిరెడ్డి, సీనియర్ నేత మహమ్మద్ షబ్బీర్, రెడ్డెయ్య, బాల నరసింహులుతో కలిసి ఆయన బాబుషూరిటీ.. భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ప్రజల్లోకి వైకాపా ప్రభుత్వ పాలన తీరు, టీడీపీ మేనిఫెస్టోను తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి అన్యాయాలు, అక్రమాలు, విధ్వంసాలు, ప్రశ్నించే వారిపై తప్పుడు కేసులు ఎక్కువయ్యాయన్నారు. వైకాపా ప్రభుత్వం ప్రజా సమస్యలు, పాలనను పక్కన పెట్టిందని, అన్యాయాలను ఎదిరించే వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో ఎన్నో ఫ్యాక్టరీలు వచ్చాయని, వీటి ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు లభించాయన్నారు. ప్రస్తుతం యువతకు ఉపాధి కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలని, తిరిగి రాష్ట్రం ప్రగతి దిశగాఅడుగులువేస్తుందన్నారు. చంద్రబాబుతోనే రాష్ట్ర ప్రగతి సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున, చంటి, రామాంజనేయులు, రమణ, పెద్దింటి లక్ష్మణ్, చెంద్రాయుడు, పోతిరెడ్డి శివ, బాలా, భానుకిరణ్, కృష్ణ, ఈశ్వరయ్య, రామగంగిరెడ్డి, ఆర్.వి.రమేష్, మడకా శ్రీను, శ్రీరామిరెడ్డి, వీరభద్ర, గండి దేవస్థాన ఛైర్మన్ వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి



పులివెందుల రూరల్, నవంబర్ 18, ప్రభాతవార్త మోడల్‌టౌన్‌లో భాగంగా పులివెందులలో జరుగుతున్న అభివృద్ధి పనులు గడువులోగా త్వరితగతిన పూర్తి చేయాలని పాడా ఓఎస్డీ అనీల్‌కుమార్‌రెడ్డి సూచించారు. పులివెందులలో మెడికల్ కాలేజి, సెంట్రల్‌బోలేవార్డు, హౌసింగ్ కాలనీలలో జరుగుతున్న నిర్మాణాలను శనివారం ఆయన పరిశీలించారు. పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. బోలేవార్డులోకి వాహనాలు వచ్చి వెళ్లే విధంగా ఏర్పాట్లు ఉన్నాయా లేదా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ రాజగోపాల్‌రెడ్డి, మోడల్‌టౌన్ మున్సిపల్ డీఈ చిదానందరెడ్డి, ఏఈలు పాల్గొన్నారు.

# గుంతల ఆంధ్రప్రదేశ్‌కు దారేది

- తెలుగుదేశం జనసేన పార్టీల సంయుక్త ఆందోళన
- రాజంపేట జనసేన నేత అతికారి దినేష్, వీరబల్లి
- టిడిపి మండల నాయకుడు భానుగోపాల్ రాజు లు నిరసన

వీరబల్లి, నవంబర్18, ప్రభాతవార్త : గుంతల ఆంధ్రప్రదేశ్‌కు దారేది అంటూ ప్రస్తుత రోడ్డు దుస్థితి పై తెలుగు దేశం, జనసేన పార్టీ శ్రేణులు సంయుక్తంగా నిరసన కార్యక్రమాన్ని వీరబల్లి మండల కేంద్రంలో శనివారం నిర్వహించారు. మొదటగా మండల కేంద్రం నుండి కట్టక్రింద హరిజనవాడ కాలనీ ప్రధాన రోడ్డు మీదుగా ర్యాలీ నిర్వహించి అక్కడ రోడ్లపై గుంతలను పరిశీలించి ఆ రోడ్డు ఈ రోడ్డు ఈ దుస్థితిలో ఉండడానికి కారణమైన వైసిపి ప్రభుత్వ తీరుపై నినాదాలు చేశారు. అలాగే బట్టుపల్లె మార్గంలోని రోడ్లను పరిశీలించి ఆ రోడ్డుపై ఉన్న గుంతలను పరిశీలించి అద్వాన్నంగా మారిన గుంతల పై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం వచ్చిన నాటి నుండి రోడ్డు పనులను పూర్తి చేయకపోవడం పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ హయాంలో రోడ్ల పరిస్తితి అద్వాన్నంగా మారినా మరమ్మత్తులు చేసుకోలేకపోవడం చాలా సిగ్గు చేటన్నారు. కనీసం రోడ్లపై వున్న గుంతలను కూడా పూడ్చలేని దౌర్భాగ్య స్థితిలో వైసిపి ప్రభుత్వ యంత్రాంగం ఉందని విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా రోడ్ల పరిస్తితి చాలా అద్వాన్నంగా మారాయని తెలియజేశారు. నూతన రోడ్డు కట్టకపోయినా పరవాలేదు కనీసం ఉన్న రోడ్లపై ఉన్న గుంతలను కూడా పూడ్చలేని స్తితిలో పైసిపి ప్రభుత్వం ఉందని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో వీరబల్లి టిడిపి నాయకుడు సురేంద్రా రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు ఆంజనేయులు రెడ్డి, మాజీ సర్పంచ్ లక్షుమయ్య, టిడిపి సీనియర్ నాయకుడు జయచంద్రా రెడ్డి, వీరబల్లి జనసేన నాయకుడు గుగ్గిళ్ళ నాగార్జున, టిడిసి మండల ఉపాధ్యక్షుడు దుర్గం ఆంజనేయులు, జనసేన నాయకులు జయరామయ్య, మండల మహిళా అధ్యక్షురాలు నాగసుబ్బమ్మ, తెలుగు యువతజిల్లా కార్యదర్శి నేతి రమేష్ బాబు, సాంబయ్య, జనసేన నాయకులు జగిలి ఓబులేసు, టిడిపి నాయకులు నాగప్ప నాయుడు, తుమ్మల రమేష్, వీరామృత నాయుడు, వి.ఆంజనేయులు, జన సైనికులు గుగ్గిళ్ళ వెంకటేష్, నేతి వెంకటేష్, రామక్రిష్ణ రాజు, వెంకట్రామ రాజు, హరి, భాస్కర్, ఈశ్వరయ్య, శివ, టిడిపి కార్యకర్తలు వినయ్, పవన్, గుగ్గిళ్ళ వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.



# కలికిరిలో కిశోర్‌కుమార్‌రెడ్డి పర్యటన

### - భవిష్యత్తుకు గ్యారెంటీపై ప్రజలకు అవగాహన



కలికిరి, నవంబరు 18, ప్రభాతవార్త: కలికిరి మండలంలో శనివారం పీలేరు నియోజకవర్గం తెదేపా ఇన్‌ఛార్జి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి విస్తృతంగా పర్యటించారు. పంచాయతీలోని కొత్తపల్లె, తుమ్మలపేట, వడ్డిపల్లె, చెరువు ముందురపల్లె గ్రామాల్లో కిశోర్‌కుమార్‌రెడ్డి, జనసేన పార్టీ ఇన్‌ఛార్జి దినేష్‌తో కలిసి పంచాయతీలో పర్యటించారు. ఇంటింటికి వెళ్లి తెదేపా అధినేత నారా చంద్రబాబునాయుడు అమలు చేస్తున్న భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాలపై ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు అందజేశారు. తమ గ్రామాలకు కిశోర్‌కుమార్‌రెడ్డి వస్తున్నారని అధిక సంఖ్యలో తెదేపా నాయకులు, కార్యకర్తలు, జనసేన నాయకులు, కార్యకర్తలు, గ్రామాల్లో కిశోర్‌కుమార్‌రెడ్డికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కిశోర్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో రాబోయేది తెదేపా ప్రభుత్వమన పేద, బడుగు, బలహీన వర్గాలను ఆదుకునేందుకే తెదేపా భవిష్యత్తుకు గ్యారెంటీ ద్వారా ఆరు పథకాలను అమలు చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. తెదేపాకు రాబోయే ఎన్నికల్లో ఓట్లు వేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కలికిరి మేజర్ పంచాయతీ సర్పంచ్ రెడ్డివారి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, కలికిరి మండలం టీడీపీ అధ్యక్షుడు నిజాముద్దీన్, రాజంపేట పార్లమెంటు జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు వాసనూరి చంద్రశేఖర్, కలికిరి పంచాయతీ టీడీపీ బూత్ కన్వీనర్లు మునాఫ్, తేజ, టీడీపీ మైనార్టీ నాయకులు అల్లాఉద్దీన్, కలికిరి మండలం టీడీపీ సీనియర్ నాయకులు సహదేవరెడ్డి, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చేనేత కార్మికుడు ఆత్మహత్య

మదనపల్లెక్రైం, నవంబర్ 18 ప్రభాతవార్త : అప్పుల బాధ తో మనస్థాపం చెందిన చేనేత కార్మికుడు ఉరేసు కొని ఆత్మ హత్య చేసుకొన్నాడు. ఈ సంఘటన శనివారం మదనపల్లెలో చోటు చేసుకొంది. పెద్దమండ్యం మండలం మందలవారిపల్లెకు చెందిన అంజనప్ప(34) మదనపల్లెలో నివాసం ఉంటూ మగ్గంనేస్తూ జీవించేవాడు. ఈ నేపథ్యంలో అప్పులు చేసి వారి నుంచి వేధింపులు అధికమయ్యాయి. దీంతో మనస్థాపంకు గురై ఇంటిలోని ఉరేసుకొని ఆత్మహత్య చేసుకొన్నాడు. గమనించిన కార్మికులు ఘటనపై రెండవ పట్టణ పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనాస్థలానికిచేరుకొని మృతదేహాన్నిపరిశీలించిఘటనపై ఆరా తీశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



## ధర్నాకు అనుమతి ఇవ్వండి



పులివెందుల, నవంబర్ 18, ప్రభాతవార్త ః అంగన్వాడీ వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం సోమవారం మధ్యాహ్నం ధర్నా నిర్వహించేందుకు అనుమతి ఇవ్వాలని సీఐటీయూ అంగన్వాడీ హెల్పర్స్, వర్కర్స్ యూనియన్ నాయకురాలు కోరారు. శనివారం పులివెందుల సీడీపీవో కార్యాలయంలో సూపర్‌వైజరు నాగేశ్వరిని వారు కలిసి వినతిపత్రం సమర్పించారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీలకు గ్రాచ్యుటీని మన రాష్ట్రంలో అమలు చేయాలని కోరారు. పదోన్నతులు కల్పించాలని, వైఎస్ఆర్‌సంపూర్ణ పోషణ మెనూ ఛార్జిలు పెంచాలని, లబ్ధిదారులకు నాణ్యమైన సరుకులు ఇవ్వాలని, ఎఫ్ఆర్ఎస్ రద్దు చేయాలని, మూడు యాప్‌లను రద్దు చేసి కేవలం ఒక యాప్ ద్వారా విధులు నిర్వహించే విధంగా అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పులివెందుల సీఐటీయూ అంగన్వాడీ ప్రాజెక్టు అధ్యక్షురాలు పద్మావతి, ప్రధాన కార్యదర్శి సలీమా, మండల నాయకురాలు పద్మ, స్వప్న, కళ, స్రవంతి, సుబ్బలక్ష్మి, మమత, శ్రీలక్ష్మి, యంగమ్మ, భాగ్య, ప్రశాంతి, తదితరులు పాల్గొన్నారు.

# కాలువల నిర్మాణానికే ఇసుక

### ..ఉపసర్పంచ్ నందకుమార్



మదనపల్లె, నవంబర్ 18 ప్రభాతవార్త : గ్రామస్థుల విన్నపం మేరకు కొత్తపల్లెలో మురుగనీటి కాలువల నిర్మాణాల నిమిత్తం ఇసుకను వాడుకోవడం జరుగు తోందని ఉపసర్పంచ్ నందకుమార్ తెలిపారు. శనివారం ఆయన కాలువ నిర్మాణ పనుల వద్ద గ్రామస్థులతో కలసి విలేకర్లతో మాట్లాడారు. ఇసుకను అక్రమ రవాణా చేస్తున్నట్లు తనపై వచ్చిన ఆరోపణలు అవాస్తం అన్నారు. ఎన్నో ఏళ్ళుగా కొత్తపల్లెకు మురుగునీటి కాలువలు లేకపోవడం వల్ల వర్షపునీరు, మురుగునీరు ఇళ్ళల్లోకి వస్తుండడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడేవారన్నారు. గ్రామ పంచాయితీలో నిధులు లేకపోయిన సొంత నిధులతో కాలువ నిర్మాన పనులు చేపుడుతున్నానన్నారు. కాలువ పనులకు మాత్రమే ఇసుకను వాడుకోవడం జరుగుతోందని అక్రమంగా ఎక్కడా తరలించలేదన్నారు. అధికారులు కూడా కాలువ నిర్మాణ పనులను పర్యవేక్షించి గ్రామస్థులకు మరిన్ని సౌకర్యాలు కల్పించాలని ఆయన కోరారు.

# డ్రైవర్ల రాష్ట్రస్థాయి సదస్సు విజయవంతం చేయండి



మదనపల్లె, నవంబర్ 18 ప్రభాతవార్త : కర్నూల్‌లో డిసెంబర్ 9న జరిగే ఆటోడ్రైవర్స్, వర్కర్స్ రాష్ట్ర స్థాయి సదస్సును విజయవంతం చేయాలని ఏఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్.శివ, జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివలు డిమాండ్ చేశారు. శనివారం మార్కెట్‌యార్డు ఆటో స్టాండ్ వద్ద విలేకర్లతో మాట్లాడుతూ ఆటోడ్రైవర్లకు ప్రభుత్వం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పెరిగిన ఇన్సూరెన్స్ తగ్గించాలని, ఆటో ఫైనాన్స్‌ర్ల అరికట్టాలని, లైసెన్స్ కలిగిన ఆటో డ్రైవర్లకు కొత్త ఆటోలకు గానూ బ్యాంకుల ద్వారా ప్రభుత్వం రుణాలు మంజూరు చేయాలన్నారు. 60ఏళ్ళు నిండిన ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు నుంచి నెలకు రూ.5వేలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రెడ్డప్ప, ఖాదర్‌బాషా, తిరుమల, రామక్రిష్ణ, నాగరాజు, బావాజాన్, రెడ్డప్ప, రఫి తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోండి



పులివెందుల, నవంబర్ 18, ప్రభాతవార్త ః ప్రతిఒక్కరూ గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్‌పర్సన్ లింగాల ఉషారాణి కోరారు. పులివెందుల పట్టణంలోని అహోబిళాపురం ఉన్నత పాఠశాలలో శనివారం 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రంథాలయాల వల్ల బహుళ ప్రయోజనాలు లభిస్తాయన్నారు. మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ వరప్రసాద్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి గ్రంథాలయాలకు వెళ్లే అలవాటును అలవరచుకోవాలని తెలిపారు. ప్రభుత్వం కూడా గ్రంథాలయాలలో అన్నిరకాల ప్రయోజనాలు కలిగేలా తీర్చిదిద్దిందన్నారు. ప్రతిఒక్కరు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మార్కెట్‌కమిటి ఛైర్మన్ చిన్నప్ప మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే గ్రంథాలయాలకు వెళ్లడం వలన విజ్ఞానం పెంపొందే అవకాశం ఉందన్నారు. అందరికీ ఉపయోగపడే పుస్తకాలు గ్రంథాలయాల్లో లభిస్తాయన్నారు. కార్యక్రమంలో నాల్గో వార్డు కౌన్సిలరు పార్నపల్లె కిషోర్, సివిల్ సప్లైస్ డైరెక్టరు గంగాధ్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు భాస్కర్, తొండూరు లైబ్రేరియన్ స్వరూపరాణి, తదితరులు పాల్గొన్నారు. వారోత్సవాలకు సహకరించిన ప్రతి ఒక్కరికీ లైబ్రేరియన్ కిరణ్ ధన్యవాదాలు తెలిపారు.

# రేషన్‌బియ్యం వాహనాలపై ప్రధాని ఫోటో పెట్టాలి

### తహశీల్దార్ కార్యాలయం వద్ద బిజెపి నాయకులు నిరసన



మదనపల్లె, నవంబర్ 18 ప్రభాతవార్త : చౌకదుకాణాల నుంచి ఇళ్ళవద్దకు తీసుకువెళ్ళే రేషన్‌బియ్యం వాహనాలపై ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఫోటో పెట్టాలని బిజెపి నాయకులు తెలిపారు. శనివారం తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసనలు వ్యక్తం చేసి రెవెన్యూ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్లంపల్లి ప్రశాంత్, ఆకుల క్రిష్ణమూర్తి, బాలసుబ్రమణ్యం, భగవాన్, బర్నేపల్లె రవికుమార్‌లు మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం 60శాతం సబ్సిడీతో రేషన్‌బియ్యాన్ని అందిస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వ ద్వారా వచ్చే పథకాలకు ప్రధాని ఫోటో అంటించాలన్నారు. రాష్ట్ర అధ్యక్షులు పురందేశ్వరీ, బిజెపి యువమోర్చా రాష్ట్ర అధ్యక్షులు మిట్టా వంశీక్రిష్ణ ఆదేశాల మేరకు జిల్లా యువమోర్చా కార్యదర్శి రాయల్ నారంశెట్టి గిరీష్‌రాయల్ ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులకు వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు క్రిష్ణయ్యవర్మ, పూలనాగరాజు, డాక్టర్ అజంతుల్లాఖాన్, ప్రమ్‌చంద్ తదితరులు పాల్గొన్నారు.

# జగన్ పాలనలో రోడ్లన్నీ ఉయ్యాల..జంపాల

## టిడిపి నాయకులు నిరసన



ములకలచెరువు, నవంబర్ 18 ప్రభాతవార్త : రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రోడ్లన్నీ ఉయ్యాల..జంపాల అన్నట్లు తయారయ్యాయని మండల టిడిపి కన్వీనర్ పాలగిరి సిద్ద అన్నారు. శనివారం టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడు పిలుపుమేరకు మండల అధ్యక్షులు పాలగిరి సిద్ద ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై నిరసన వ్యక్తం చేవారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో వైకాపా ప్రభుత్వం ఏర్పడిన్పటి నుంచి రోడ్డులో పెద్దపెద్ద గుంతలు పడి ప్రమాదాకలు గురవుతున్నారన్నారు. పలు గ్రామీణ రోడ్లు ఇప్పటికే అధ్వాన్నంగా ఉన్నాయని రాష్ట్రంలో ప్రతి గ్రామ అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం అధికారంలోకి రావాలనితెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ నాయకులు కెవి.రమణ, కేశవులు, వెంకటస్వామి, నారాయణస్వామి, సుబ్బినాయుడు, కుక్కల సుదర్శన్, శివన్న, రెడ్డప్ప, మాజీ ఎంపిపి నరసింహులు, సుధాకర్‌నాయుడు, ఉమా, సోము, శంకర్‌నారాయణ, బసవి శ్రీనివాసులు, రవి, గంగాదపవి, ప్రసాద్, శివన్న, గౌతం, ఇర్షాద్, ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.

## జగన్ తాటాకు చప్పుళ్లకు బీటెక్ రవి భయపడరు



వేంపల్లె, నవంబర్ 18, ప్రభాతవార్త ః రాష్ట్రంలో నిరంకుశ పాలన చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తాటాకు చప్పుళ్లకు టీడీపీ మాజీ ఎమ్మెల్సీ, పులివెందుల టీడీపీ ఇన్‌ఛార్జి మారెడ్డి రవీంద్రనాథరెడ్డి (బీటెక్‌రవి) భయపడరని ఆ పార్టీ ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షుడు మేదర రవికుమార్‌రెడ్డి అన్నారు. శనివారం వేంపల్లెలోని నాలుగురోడ్ల కూడలిలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద టీడీపీ కార్యకర్తలతో కలిసి బీటెక్ రవి అరెస్టు పట్ల ప్లకార్డులు చూపుతూ తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా బీటెక్ రవిని పోలీసులు అరెస్టు చేయడం దారుణం అన్నారు. టీడీపీ ఆధ్వర్యంలో చేపట్టిన బాదుడే బాదుడు, ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి, బాబు షూరిటీ.. భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాల ద్వారా ప్రజల నుండి మంచి స్పందన లభించిందన్నారు. వైకాపా పాలనపై తీవ్ర అసంతృప్తి వ్యక్తమైందని, అడుగడుగునా ప్రజలు బీటెక్ రవికి మంగళహారతులు పట్టారన్నారు. దీంతో వైకాపా ప్రభుత్వానికి ఓటమి భయం పట్టుకుందన్నారు. బీటెక్ రవికి ప్రజల నుండి వస్తున్న ఆదరణను ఓర్వలేక వైకాపా ప్రభుత్వం ఇలాంటి దుర్మార్గపు చర్యలకు పాల్పడినట్లు ఆరోపించారు. వైకాపా ఎన్ని కుట్రలు చేసినా, ప్రజలు టీడీపీ వైపు ఉన్నారని, రానున్నది టీడీపీ ప్రభుత్వమే అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రాఘవేంద్ర, దేవేంద్ర, హరిక్రిష్ణ, క్రిష్ణనాయక్, నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

# కరువు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

### కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు రెడ్డిసాహెబ్



మదనపల్లె, నవంబర్ 18 ప్రభాతవార్త : వర్షాభావ పరిస్థితుల వల్ల కరువుతో ఇబ్బందులు పడుతున్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎస్.రెడ్డి సాహెబ్ డిమాండ్ చేశారు. శనివారం రూరల్ మండలంలోని సిటిఎం గ్రామంలో ఆయన పార్టీ నాయకులతో కలసి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ప్రభుత్వం నియోజకవర్గంలోని అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలన్నారు. ప్రభుత్వం రైతులకు ఎలాంటి ప్రోత్సాహం ఇవ్వకపోవడం వల్ల పలువురు గ్రామాలు వదలి పట్టణలకు వలసపోతున్నారన్నారు. రైతులను ఆదుకోవాలంటే ఇటు రాష్ట్రంలో, అటు కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలన్నారు. కరువు రైతులకు ప్రభుత్వం పరిహారంకూడా ఇచ్చి ఆదుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు వై.సురేంద్రరెడ్డి, చలపతి, పాలేటి, ఎస్‌కె.బాషా, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 22న కలికిరి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

కలికిరి, నవంబరు 18, ప్రభాతవార్త: కలికిరి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 22న బుధవారం ఉదయం 10 గంటలకు కలికిరి మండలం ఎంపీపీ వేంపల్లె నూర్జహాన్ అధ్యక్షతన సమావేశం జరుగుతుందని ఎంపీడీవో గంగయ్యతెలిపారు. ఈసమావేశానకి మండలంలో ని ఎంపీటీసీలు, సర్పంచులు, అన్ని శాఖల అధికారులు హాజరుకావాలని ఎంపీడీవో కోరారు.

# పాదయాత్రకు సంఘీభావం



వేంపల్లె, నవంబర్ 18, ప్రభాతవార్త ః రాష్ట్రాభివృద్ధికి, రాష్ట్ర ప్రజల సంక్షేమానికి విశేష కృషి చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎంగా రావాలని వేంపల్లె మండల జగనన్న సచివాలయాల కన్వీనరు, సర్పంచి శ్రీనివాసులు అన్నారు. శనివారం రాష్ట్ర ఎస్సీ కమీషన్ సభ్యుడు బసవరాజు ఆధ్వర్యంలో చేపట్టిన ఇడుపులపాయ నుండి ఇచ్చాపురం వరకు పాదయాత్రకు ఆయన సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైకాపా 175 స్థానాలకు 175స్థానాలు గెలుపొందాలన్నారు. అలాగే ఈ పాదయాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షించారు. చరిత్రలో ఎన్నడూలేని విధంగా ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను సీఎం జగన్ అందిస్తున్నారని, పారదర్శకంగా వివక్షతకు తావివ్వకుండా ఎలాంటి అవినీతి జరగకుండా సచివాలయ వ్యవస్థలో సీఎం పాలన అందిస్తున్నట్లు వివరించారు. ఇవాళ ప్రతి ఇంట్లో సంక్షేమం అభివృద్ధి కనిపిస్తోందన్నారు. ప్రతి ఇంటికీ మేలు జరిగిందని, 175 స్థానాలను వైకాపా కైవసం చేసుకుంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అన్నివర్గాల సంక్షేమమే జగనన్న ప్రభుత్వ ఏకైక లక్ష్యంగా ఆయన పేర్కొన్నారు. ఈ సంఘీభావ యాత్రలో మార్కెట్ కమిటి డైరెక్టరు జాకీర్ హుసేన్, సచివాలయ కన్వీనరు నాగేష్, వార్డు సభ్యుడు సునీల్, నాయకులు భూషణం, మహీర్, ముక్తియార్, తదితరులు పాల్గొన్నారు